# మహాద్భుత గ్రహ కూటమి తరుణం - మీ బిడ్డకు మహాపురుషుడయ్యే అవకాశం

వెయ్యేళ్లకు ఒకసారికూడా రాని ఒక మహత్తర అవకాశం సంతానం పొందబోయే తల్లిదండ్రులకు అతి త్వరలో లభించబోతున్నది. రోదసిలోని గ్రహ కూటమిలో జరగబోతున్న ఒక మహాద్భుతం ద్వారా ప్రకృతి కల్పిస్తున్న సువర్ణావకాశం ఇది.

నవ గ్రహాలలో రాహు, కేతులను ఛాయా గ్రహాలు అంటారు. వాటిని మినహాయిస్తే తతిమా ఏడు గ్రహాలు ఒకేరోజు ఒక కూటమిగా ఏర్పడటం చాలా చాలా అరుదుగా జరిగే అద్భుతం. ఉదాహరణకు బుధ, శుక్ర గ్రహాలకు ఉచ్ఛ స్థానం కన్య, మీన రాసులు; ఇవి రెండు ఈ రాశులలోకి ఒకేసారి రావాలంటే వాటి మధ్య దూరం 150 నుంచి. 180 డిగ్రీల వరకు వుండాలి. అయితే ఇవి సూర్యుడు చుట్టూ వల యాకారంలో పరిభ్రమిస్తున్నందు వల్ల వాటి మధ్య దూరం 70 డిగ్రీలకు మించదు. అందువల్ల అవి ఒకే ఉచ్ఛదశకు చేరుకోవడం అసంభవం. ఒక్కొక్క గ్రహం ఒక్కొక్క సమయంలో ఈ ఉచ్ఛదశకు వెళ్లి, మళ్లీ తమ స్థానం మార్చుకుంటూ వుంటాయి. అనంతకాలం నుంచి జరుగు తున్న క్రమం ఇది.

అయితే వేలాది సంవత్సరాలకొకసారి వీటి స్థితిలో మార్పులు వస్తుంటాయి. త్రేతాయుగంలో శ్రీరాముడి జననం రోజు అటువంటి అద్భుతం జరిగింది. ఆ మహాపురుషుడి జనన సమయంలో సూర్యుడు, శుక్రుడు, కుజుడు, గురువు, శని గ్రహాలు అయిదు కల్సి ఒక గ్రహ కూటమిగా ఏర్పడ్డాయి. ఈ అయిదు గ్రహాలు ఆ రోజు తమ ఉచ్ఛ స్థానాలలో వుండినాయని రామాయణం పేర్కొంటున్నది. ఆ సమయంలో చంద్రుడు కర్కాటక రాశిలో, పునర్వసు నక్షత్రం నాలుగవ పాదంలో వుండినాడని కూడా రామాయణంలో వుంది. ఇటువంటి గ్రహ కూటమి కలియుగం ఆరంభమైన 5104 సంవత్సరాలలో ఒకే ఒకసారి - 1042 సంవత్సరంలో వచ్చింది. అయితే త్రేతాయుగంలో శ్రీరామ జననం జరిగినట్లు, కలియుగంలో వచ్చిన ఈ గ్రహ కూటమి సమయంలో మరే మహా పురుషుడి జననం జరగలేదు. ఆ సమయంలో ఆ మహాద్భుత గ్రహకూటమి ఏర్పడినప్పటికి, లగ్న దశాధిపతులు దుష్టస్థానములలో లేదా దుష్టస్థానములలో వుండే గ్రహ నక్షత్రములలో వుండడం వల్ల ఆ సమయంలో పుట్టిన బాలలు శ్రీరామ చంద్రుడి వలే కీర్తి ప్రతిష్టలు తెచ్చుకోలేక పోయి వుండవచ్చు.

ఇప్పుడు, వెయ్యి సంవత్సరాల తర్వాత - 2003, మే నెల 3, 4తేదులలో ఈ ప్రకృతి పరమాద్భుతం మరొకసారి ఆవిష్కృతం కాబోతున్నది. ఆ రెండు రోజులలో సూర్య చంద్ర, శుక్ర, కుజ, గురు గ్రహాలు తమ తమ ఉచ్ఛ స్థానాలకు చేరి, ఒకే గ్రహ కూటమిగా ఏర్పడ బోతున్నారు. చంద్రుడు వృషభంలోని లాభ స్థానంలో వుండబోతున్నారు. అందువల్ల ఈ సమయంలో, కర్కాటక లగ్న శుభాంశంలో జన్మించే ఏ శిశువు అయినా మహోన్నత స్థితికి ఎదగ గల అవకాశం వుంది.

శిశు జనన సమయ నిర్ణయంలో ప్రస్తుత వైద్య శాస్త్రం ఎంతగా అభివృద్ధి చెంది వుందో మనకు తెలుసు. అందువల్ల సంతానం పొందగోరే దంపతులు, ప్రవీణుడైన జ్యోతిష్య శాస్త్రజ్ఞుడిని సంప్రదించి, 2003 సంవత్సరం మే నెల 3 లేదా 4తేదులలో ఒక మంచి ముహూర్తం నిర్ణయించుకుని, ఆ సమయానికి తమ శిశు జననం జరిగేటట్లుగా సిజేరియన్ ప్రక్రియ ద్వారా ఏర్పాటు చేసుకోగల్గితే వెయ్యేళ్లకు ఒకసారి మాత్రమే లభించే ఈ అవకాశాన్ని వినియోగించుకోగల్గుతారు. ఆ సమయానికి శిశువు తల్లి గర్భం నుంచి వెలువడి, ప్రాణవాయువు పీల్చు కొనేట్లు చేయవల్సి వుంటుంది.

**పుట్టబోయే బిడ్డ శ్రీరాముడంతటి వాడు కావాలనుకుంటే పై ఏడాది మే 3తేది ప్రసవం వచ్చేటట్లు చూసుకోండి!**

(బెంగుళూరులో స్థిరపడిన నెల్లూరీయుడు కాకాని రమణారెడ్డి గారు గ్రహ కూటములపై సునిశిత పరిశోధన చేస్తున్నారు. 80ఏళ్లకు పైబడిన వయస్సులో ఆయన ఈ విషయంలో చూపుతున్న శ్రద్ధ, పడుతున్న శ్రమ అబ్బురమైనవి. పైన చెప్పిన గ్రహ కూటమి ఏర్పాటుపై ఆయన పరిశోధనా పూర్వక వ్యాసానికి టైమ్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వంటి ఆంగ్ల పత్రికలు జాతీయ స్థాయి ప్రచారం కల్పించాయి. నెల్లూరు పాఠకుల సమాచారం కోసం దాన్ని సంక్షిప్తంగా ఇక్కడ ప్రచురిస్తున్నాము. దీనిపై ఎవరికైనా సందేహాలు, సూచనలు కావాలనుకుంటే రమణారెడ్డి గారికి నేరుగా - F-1, కళ్యాణ్‌అపార్ట్‌మెంట్స్, 4A, మెయిన్, చెల్లకెరి, బెంగుళూరు-43 అన్న చిరునామాకు వ్రాయండి.

-సంపాదకుడు, జమీన్‌రైతు)


**జమీన్‌రైతు చందా**

సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ. 800లు
చెక్కు ద్వారా చందా చెల్లించు వారు అదనంగా బ్యాంక్ కమీషన్ రూ.40లు కలిపి పంపండి.



**అన్నీ ప్రముఖ కంపెనీల మందులు లభించును**

**వివేకా మెడికల్స్**

పొగతోట, నెల్లూరు
ఫోన్: 327691





నెల్లూరు ఆర్టీసి బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఏడాదికే నిలిచిపోయిన మిలీనియం క్లాక్.

# కమీషనర్ బదిలీ - ఇక కమీషన్లకు మజిలీ

· నెల్లూరు మునిసిపల్ కమీషనర్ సోమిరెడ్డి బదిలీ జరిగి పోయింది. ఏడు నెలలుగా ప్రజలు పన్నుల రూపంలో కట్టిన, కడుతున్న డబ్బుకు కాపలా కుక్కలా కాపు కాసిన సోమిరెడ్డి బదిలీ తెలుగుదేశం నాయకులకు అంతులేని ఆనందాన్నిస్తోంది. భవిష్యత్తు గురించి వారు రంగుల కరెన్సీ కలలు కంటున్నారు. ప్రైవేట్ చెత్త, మంచినీటి ట్యాంకర్లు త్వరలో రానున్నాయని సంబర పడి చంకలు ఎగరేస్తున్నారు. మునిసిపల్ కమీషనర్‌గా సోమిరెడ్డి తన ఏడు నెలల హయాంలో కమీషనర్ అనే వాడు ఎలా ఉండాలో చేసి చూపించాడు. గతంలో కమీషనర్ల మాదిరి, మంత్రికో, ఛైర్‌పర్సన్‌కో జవాన్‌గా కాకుండా ప్రజల సొమ్ముకు దివాన్‌గా వ్యవహరించాడు. విధి నిర్వహణలో మొండిగా వ్యవహరించాడు. కమీషనర్‌గా సోమిరెడ్డి వచ్చిన తర్వాత మార్చి నెల నుంచి ముప్పాతిక మంది కౌన్సిలర్లు బినామి పేర్లతో చెత్త ట్రాక్టర్లు, 'మంచినీటి ట్యాంకర్లు, ప్రైవేట్ సిబ్బంది పేరుతో చేసిన దోపిడీకి అడ్డుకట్ట వేశారు. దీంతో కేవలం నాలుగు నెలల్లోనే మునిసిపల్ ఖజానాకు 48లక్షలు మిగిలింది. అంటే మన పాలకులు నెలకు చెత్త ట్రాక్టర్లు, మంచినీటి ట్యాంకర్ల పేరుతో 12లక్షలు భోంచేశారన్న మాట. దీంట్లో అమ్మగారి వాటా ఎంతో అయ్యగారి మూట బరువెంతో ఆ రంగడికే తెలియాలి. మునిసిపల్ సిబ్బందికి జీతాలివ్వలేని దుస్థితిలో ఉన్న పరిస్థితిని చక్కదిద్ది ఏ నెలకు ఆ నెల జీతాలిచ్చే ఏర్పాటు చేశారు. మునిసిపాలిటీకి వున్న 4కోట్ల అప్పును ఏడు నెలల్లో 90లక్షలకు

**ఆనందంలో తెలుగు నేతలు**
**వాలుతున్న రాబందులు**

తరువాయి 7వ పేజీలో


**శ్రద్ధాంజలి**



జననం: 25.7.1919 మరణం: 1.8.2002

యల్లాయపాళెం ప్రసన్నమల్లికార్జున స్వామి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త, జి.వ. హైస్కూల్ వ్యవస్థాపకులు, ఛేర్మన్, మాకందరికీ మార్గదర్శి, మా తండ్రి

**శ్రీ చేవూరు సుబ్బరామిరెడ్డి గారు**

1.8.2002తేది పరమపదించారు. వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

**ఉత్తరక్రియలు**

16.8.2002 తేది శుక్రవారం - నిలుపు
17.8.2002 తేది శనివారం - ఎత్తుగేవు

యల్లాయపాళెం గ్రామంలో మా స్వగృహమున జరుగును.
బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

చేవూరు సూర్యనారాయణరెడ్డి, భార్య: చేవూరు శ్యామలమ్మ, చేవూరు రాజారామచంద్రారెడ్డి మరియు కుటుంబ సభ్యులు

